క్లుప్తంగా

విద్యార్థులకు 160 కంచాల వితరణ



విద్యార్థులకు కంచాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కనక మల్లీశ్వరి

కె.కోటపాడు: గొండుపాలెం హైస్కూల్‌లో 160 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కంచాలను సర్పంచ్ బండారు కనకమల్లీశ్వరి పంపిణీ చేశారు. వీటిని తన తల్లి రమణమ్మ జ్ఞాపకార్థంగా ఉపాధ్యాయిని తారకేశ్వరి సొంత నిధులతో సమకూర్చారు. సేవా కార్యక్రమాలు చేస్తున్న ఉపాధ్యాయిని పలువురికి స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా సర్పంచ్ అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయుడు నారాయణరావు, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బండారు లక్ష్మణరావు, వంటాకు నాయుడుబాబు, పీఎంసీ కమిటీ చైర్‌పర్సన్ సూర్యకుమారి పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



బోయిలకింతాడ సియోను చర్చిలో ప్రార్థనలు చేస్తున్న బూరె బాబూరావు

దేవరాపల్లి: బోయిలకింతాడ సియోను ప్రార్థనా మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ బూరె బాబూరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రెవరెండ్ విజయకుమార్, బ్రదర్ తిమోతి, బ్రదర్ నోవాహు, ఎస్కేల్‌రాజ్, సంఘ సేవలకు సమక్షంలో క్రిస్మస్ కేక్ కట్ చేశారు. మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ దండే జాన్ విక్టర్ ఆర్థిక సాయంతో సమకూర్చిన చీరలను మహిళలకు పంపిణీ చేశారు. కాశీపురానికి చెందిన నిస్సీ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టరు గొర్లె టైటస్ ఆధ్వర్యంలో తమటు గ్రామంలో గిరిజన పాస్టర్ల ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. స్థానిక చర్చి పాస్టర్ దావీదు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో టైటస్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. స్థానిక వితంతువులకు రగ్గులను పంపిణీ చేశారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నేటి నుంచి ధనుర్మాసం ఉత్సవాలు

- ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు
- నిత్య పారాయణ సేవలు



పచ్చని తోరణాలతో ఉత్సవాలకు ముస్తాబైన చోడవరం వేంకటేశ్వరస్వామి ఆలయం



గోవాడలో ఉత్సవ మూర్తులకు మెరుగులు దిద్దుతున్న అర్చకుడు



తులసీదళ పూజలందుకుంటున్న వడ్డాది వేంకటేశ్వరుడు

చోడవరం/బుచ్చెయ్యపేట: జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన వడ్డాది వేంకటేశ్వరస్వామి ఆలయం ధనుర్మాసం పూజలకు ముస్తాబైంది. ఆలయ ప్రాంగణాలన్నీ శుభ్రం చేసి సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. ఆదివారం తెల్లవారుజామున నెల గంట పెట్టడంతో ధనుర్మాస పూజలు ఆలయాల్లో ప్రారంభమయ్యాయి. అతి ప్రాచీన దేవాలయాల్లో 800 ఏళ్ల నాటి చరిత్ర ఉన్న వైష్ణవాలయాలు చోడవరం పరిసరాల్లో ఉన్నాయి. ప్రసిద్ధి గాంచిన చోడవరం కేశవస్వామి, ప్రఖ్యాతి గాంచిన వడ్డాది వేంకటేశ్వరస్వామి, చోడవరం, గోవాడ వేంకటేశ్వరస్వామి ఆలయాలు ప్రముఖంగా ఉన్నాయి. ధనుర్మాసం అంతా నెల రోజుల పాటు ఈ ఆలయాల్లో స్వామివారి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు. దీంతో అన్ని ఆలయాల్లో ఉత్సవ మూర్తులకు మెరుగులు దిద్దారు. మూలవిరాట్ విగ్రహాలను శుభ్రం చేశారు. ఆలయాలకు రంగులు వేసి ప్రాంగణాలను సర్వాంగ సుందరంగా తయారు చేసి మామిడి తోరణాలతో ముస్తాబు చేశారు. జనవరి 14వ తేదీ వరకు నెల రోజుల పాటు స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని వడ్డాది ఆలయ అర్చకుడు అంగర శ్రీకాంతచార్యులు తెలిపారు. ఈ నెల 23న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో భక్తులకు ఉత్తర ద్వార దర్శనాలు కల్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. అదే రోజు వేంకటేశ్వరస్వామి కొలువైన గిరిజాంబ కొండ నుంచి గిరి ప్రదక్షిణ నిర్వహిస్తామని ఈవో తెలిపారు. జనవరి 14న భోగి రోజున స్వామివారి సన్నిధిలో గోదాకల్యాణం నిర్వహిస్తామన్నారు.

అబ్బురపరిచిన వైజ్ఞానిక ప్రదర్శనలు



దేవరాపల్లి: మాట్లాడుతున్న ఎంఈవో-1 పడాల్‌దాస్

నర్సీపట్నం: సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు ఎంతగానో దోహదపడతాయని ఎంపీపీ సుర్ల రాజేశ్వరి అన్నారు. శనివారం స్థానిక గవర్నమెంట్ హైస్కూల్‌లో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఎంఈవో సిహెచ్.తలుపులుతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించారు. వీటికి సంబంధించి అంశాలపై ఆరా తీశారు.

దేవరాపల్లి: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనలు అబ్బురపరిచాయి. హెచ్‌ఎం, ఎంఈవో-1 బి. పడాల్ దాస్ ఆధ్వర్యంలో శనివారం ఇక్కడ మండల స్థాయిలో ఈ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులు రూపొందించిన పలు ప్రాజెక్టులు విశేషంగా ఆకట్టుకున్నాయి. వీటిని ఎంఈవో-1తో పాటు సైన్స్ ఉపాధ్యాయులు పరిశీలించారు.

ఘనంగా గౌరీపరమేశ్వరుల సారె ఊరేగింపు



సారె ఊరేగింపులో పిండి వంటకాలతో మహిళలు

నర్సీపట్నం: గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు ఘనంగా జరిగింది. పట్టణంలోని గవరవీధిలో నెల రోజులపాటు గైరమ్మ సంబరాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా అత్తారింటికి ఆడబిడ్డను చీర, సారెతో సాగనంపే విధంగా ఈ కార్యక్రమం జరిగింది. వందలాది మంది మహిళలు రకరకాల పిండివంటలతో కూడిన పళ్లాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం గౌరీపరమేశ్వరులను నిమజ్జనం చేశారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు బీబీపట్నం విద్యార్థుల ఎంపిక

రోలుగుంట: స్కై మార్షల్ ఆర్ట్స్ రాష్ట్ర స్థాయి పోటీలకు బీబీపట్నం జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 13 మంది ఎంపికైనట్టు హెచ్‌ఎం ఎస్.అప్పారావు శనివారం తెలిపారు. ఈ పోటీలకు ఎంపిక కావడానికి పీడీ కె.సావిత్రి ఎంతో కృషి చేశారన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ నెల 24, 25 తేదీల్లో చిత్తురు జిల్లా టి.టి.డి. కల్యాణ మండపంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటాలని ఆకాంక్షించారు. పి.డి.సావిత్రిని సర్పంచ్ గరగా విశ్వేశ్వరరావు, పీఎంసీ చైర్మన్ గుప్తా అభినందించారు.

హాస్టల్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న వార్డెన్ బాపునాయుడు, సురేష్

నర్సీపట్నం: వేములపూడి ఎస్సీ బాలుర వసతి గృహంలో పదో తరగతి విద్యార్థులకు అల్లాడ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు అల్లాడ సురేష్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. తన ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు తమవంతు సహకారం అందిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. వార్డెన్ బాపునాయుడు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

డిపాజిట్లపై అత్యధిక వడ్డీ

మాడుగుల రూరల్: ఫిక్స్‌డ్ డిపాజిట్లుపై అత్యధిక వడ్డీ అందిస్తున్నట్లు కె.జె.పురం ఏపీజీవీబీ బ్రాంచి మేనేజర్ ఎస్. సాయిసుధాకర్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక బ్రాంచిలో ఖాతాదారులకు అవగాహన కల్పించారు. వికాస్ ధనవృద్ధి ప్రత్యేక డిపాజిట్ల పథకంలో 1, 2, సంవత్సరాలకుగాను సీనియర్ సిటిజన్లకు 8 శాతం, సాధారణ పౌరులకు 7.50 శాతం వడ్డీ ఇస్తున్నామన్నారు. ఈ పథకం గడువు ఈ నెల 31వ తేదీ వరకు ఉందన్నారు. బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తామన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గణేష్ శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: మున్సిపాలిటీలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శనివారం శంకుస్థాపనలు చేశారు. పెదబొడ్డేపల్లిలోని 10, 11, 12, 13 వార్డుల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణాలకు ఆయన టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీటి నిర్మాణానికి రూ.1.29 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మున్సిపల్ అభివృద్ధి పనులకు రూ.8.50 కోట్లు మంజూరు చేసిందన్నారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, టి. అప్పలనాయుడు, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, కౌన్సిలర్లు బేతిరెడ్డి రత్నం, వార్డు ఇన్‌చార్జి చీటిల రాము, కోఆప్షన్ సభ్యురాలు షేక్ రోజా, సచివాలయాల కన్వీనర్ శ్రీను, బేతిరెడ్డి విజయ్, డీఈ నారాయణ, ఏఈ రవికుమార్ పాల్గొన్నారు.

తూటిపాలలో సెల్ఫీ విత్ టాపర్స్



టాపర్ విద్యార్థులతో ఉపాధ్యాయులు

మాకవరపాలెం: మండలంలోని తూటిపాలలో సెల్ఫీ విత్ టాపర్స్ కార్యక్రమం నిర్వహించారు. సమ్మెటివ్-1 పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో సెల్ఫీలు తీసుకుని వాట్సప్ చేయాలని ఏపీ విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాశ్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో శనివారం తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలో అన్ని తరగతుల నుంచి ఉత్తమ మార్కులు సాధించిన సుకుమార్, ప్రగ్యత, రిత్విక్, లోకేష్, లావణ్య, మోహన్, హరిగోపాల్‌తో హెచ్‌ఎం కోసూరు రాము, ఇతర ఉపాధ్యాయులు సెల్ఫీవిత్ టాపర్స్ కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి, వివరాలు తెలియజేసినట్టు హెచ్‌ఎం చెప్పారు.

ఉత్తరవాహినిలో గురుకుల విద్యార్థుల వనసమారాధన



ఇతర గురుకులాల నుంచి వచ్చిన ప్రిన్సిపాళ్లను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి

నర్సీపట్నం: బలిఘట్టం ఉత్తరవాహిని ప్రాంతం గురుకుల విద్యార్థులతో సందడిగా మారింది. ఇక్కడ ఎంజేపీ గురుకుల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది శనివారం వనసమారాధన నిర్వహించారు. ఆట, పాటలతో అలరించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల పిరమిడ్‌లు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎంఈవో సిహెచ్.తలుపులు, పట్టణానికి చెందిన వైద్యులు వంశీకృష్ణ, విజయశాంతి విచ్చేశారు. అతిథులను ప్రిన్సిపాల్ ఎస్.వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. గురుకులాలు క్రమశిక్షణకు మారు పేరు అని ఎంఈవో పేర్కొన్నారు. వనసమారాధన విద్యార్థులకు ఆటవిడుపుగా ఉంటుందన్నారు. ఈ విషయంలో ప్రిన్సిపాల్‌ను అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.

దేవరాపల్లి: తెనుగుపూడి బాలుర గురుకుల విద్యాలయంలో ప్రిన్సిపాల్ కె.వి.ఎల్. నర్సింహరావు ఆధ్వర్యంలో శనివారం వనసమారాధన జరిగింది. విద్యార్థులు ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా ఎంఈవో-1 బి. పడాల్‌దాస్ మాట్లాడుతూ ఇప్పట్నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధనకు కృషి చేయాలన్నారు. 2000-01 నాటి పూర్వ విద్యార్థులు డి.వి.రమణమూర్తి, ఎం.శంకర్, టి. సాగర్, చిన్నారావు ఇన్వర్టర్‌ను బహూకరించారు. ఎంఈవో-1, ప్రిన్సిపాల్‌ను సత్కరించారు. వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్. రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

సర్వేయరు కోర్సులో శిక్షణకు దరఖాస్తులు

మాకవరపాలెం: స్థానిక కేంద్రంలో సర్వేయరు శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాక్ ఆధ్వర్యంలో ఇచ్చే ఉచిత శిక్షణకు పదో తరగతి చదివి, 15 నుంచి 45 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులన్నారు. రెండు నెలల పాటు శిక్షణ ఉంటుందని, మెటీరియల్ ఉచితంగా అందజేస్తామన్నారు. 7780275922 లేదా 7780374625 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

CHANGE OF NAME

I, POTLA RAJABABU S/o. Paradesi, R/o. Pappusettipalem Village, Golugonda Mandal, Anakapalli Dist - (AP). Have changed My name From POTLA RAJU (Old Name) to POTLA RAJABABU (New Name). Hence after all my documents and correspondence will continue with my New Name POTLA RAJABABU for all Purposes

సండే క్లాసిఫైడ్స్ — సాక్షి

Automobiles

VEHICLE FOR SALE

■ Eicher 1110 Model 2012 Good condition Just 5.5 Laks Only for sale. Call : 93460 05556, 93931 24805 [V- 796959]

Education

DISTANCE EDUCATION

■ Open 10th, Inter, B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MCA, MBA, Diploma, B Pharma, Dip B.Tech, Ph.D One Sitting LLB, Nursing 100% Pass. Ph : 97010 39939 [V- 797082]

HOME TUITIONS

■ S.S.Home Tuitions LKG-PG, SSC / CBSE / ICSE, INTER (IIT / NEET / EAMCET, +1, +2), Dip & B.Tech (All Bran) Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 5164]

Goods

SECOND SALE

■ రెస్టారెంట్ సామానులు అన్నీ ఉన్నాయి. ఇండస్ట్రియల్ లైట్స్ ఫ్రిడ్జ్, 30 గేజ్ స్టెయిన్‌లెస్ స్టీల్ ప్లేట్స్ 3+2, ఆటో కంట్రోల్ ఫ్రిజ్ -1, డీఫ్రీజ్, ఏసీలు -2, బోర్స్-2, వర్కింగ్ సింగిల్ టేబుల్ సెట్-22. 40 లక్షల విలువైన సామానులు 15 లక్షలకే ఇచ్చేస్తున్నాం. ఫోన్: 63049 46725 [V- 797400]

Real Estate

FLAT FOR SALE

■ 1200 sft 2BHK FLAT, 3rd Floor for sale at Subbalaxminagar, Near Sreekanya Theatre, Railway New Colony, VSP. Cont: 84989 65040, 88856 97283. [V-797033]

VILLAS FOR SALE

2 & 3 BHK Duplex Villa for Sale in Villas Project at ANAKAPALLI 45&55 Lakhs Including GST 98480 39898 70138 77535

■ 2 BHK 1000 sft. Flat North Facing, Near to NH-16, Sakethapuram, Near Kakaninagar, NAD Junction. 2 Wheeler Parking, Ph: 94946 66990 [V- 2303]

■ New 3 BHK 1900 Sft. Spacious East Facing Flats available Near HPCL Layout P.M.Palem@ Reasonable Price. Ph : 90000 11953 [V- 11432]

■ 1065 Sft, 1125 Sft 2BHK P.M pelour Last bus stop, 1495 Sft Gayatri College, back gate. 94401 29192, 99087 18999. [C-1263664]

■ 2BHK, 760Sft, E/F, 1st Floor, 2Wheeler Parking, with cupboards, 13yrs old, Near NH-5, Laxminagar, Marripalem, Rs.36Lakhs. 9296253753 [G-8082]

FOR SALE

■ (1) దాబాగార్డెన్స్ 60 అ॥ ల రోడ్డు ఆనుకొని 146 గ॥ (2) దాబాగార్డెన్స్ 60 అ॥ల రోడ్డు ఆనుకొని 1050 Sft. (Shop) (3) దాబాగార్డెన్స్ లలితా కాలనీలో 34 గ॥ ఇల్లు అమ్మబడును. ఫోన్ : 99637 83297 [V- 797038]

■ చిట్టివలస, సంతపేట, కొత్తపేట వంపుహౌస్ దగ్గర "సుభాస్ 8 "అపార్ట్‌మెంట్ నందు మూడవ అంతస్తునందు 909 చ॥ అడుగుల ప్లాటు నెం.304 యొక్క కనీసపు ధర Rs. 25,68,000/-గా వేలము నందు అమ్మబడును. ఫోన్ : 98496 36969, 83415 66298 [V-2155]

LEASE

■ 400 గజాలులో సుజాతనగర్‌లో షెడ్ కలిగి క్లౌడ్ కిచెన్ / క్యాటరింగ్ అనువైన సామగ్రితో లీజుకు ఇవ్వబడును. మరియు గోడౌన్ లీజుకు ఇవ్వబడును. ఫోన్ : 63035 89284, 80190 01155 [V- 1332]

LAND FOR SALE

■ Ac.0.88 Cents & 2613.6 Sq.yds of Land Sorrounded by Boundry wall with Shed at Kondarajupeta Behind Raghu Eng. College, Denkada Mandal. Cont : 92810 91869 [V-3961]

■ ఒక ఎకరా నుండి 200 ఎకరాలు వరకు మా వద్ద అమ్మకానికి భూములు కలవు. మరియు 40, 70, 120 ఎకరాలు మా సొంత ల్యాండ్ కలదు. స్థలాలు అమ్మబడును మరియు కొనబడును. 8790720043 [S-189729]

www.sakshi.com

LAND FOR SALE & DEVELOPMENT

■ గజపతినగరంలో NH-43కి హైవేకు 100 మీటర్ల దూరంలో 71 సెంట్లు ఇండ్ల స్థలం అమ్మకంనకు కలదు. లేదా డెవలప్‌మెంట్‌కి ఇవ్వబడును.సంప్ర : 83176 43885 [V- 797075]

PLOT FOR SALE

■ NH-16 ఆనందపురం నుండి పెందుర్తి హైవే రోడ్‌లో శొంఠ్యాం దగ్గరలో VUDA అప్రూవ్ 6 లైన్స్ హైవేకి 2వ బిట్‌లో 250 చ॥గ॥ & 150 చ॥గ॥ అమ్మకం. ఫోన్ : 99895 91877, 94934 31577 [V- 797074]

■ VUDA 269 Sq yds (39x62) W/F 50 Feet Road. 330 Sq yds (43.6 x 70) W/N/F 60 F & 100F RD. 165 Sq yds (43.6x35) 111 Sq yds (25x40) W/F, 40 F RD. Vepagunta to Gosala Near BRTS 200 'F' Road facing. Simhapuri layout. Cont : 83094 94629, 98851 80930 [V- 2907]

■ భోగాపురం టోల్‌గేట్ దరి హైవేకి 4 కి.మీలో ఇళ్ల స్థలాలు 100, 200, 300 గజాలు కలవు. గజం 4499/- చుట్టూ కాంపౌండ్‌వాల్, ల్యాండ్ కన్వర్షన్‌తో స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్ : 76720 16183 [V- 1783]

■ Limited Period offer 267, 423, 433, Sqyd. 40', 60' & 80' Ft Rd Facing Towards Sunray Resorts Rd, Nr. GMR, Bhogapuram Air port, Bank Loan. Ph : 8885567211 [V- 11433]

■ For Sale : 361 Sq yards Plot at Dharmapuri Venkateshwara Nagar Layout Plot No:15 Vizianagaram. Cont : 94938 87644, 94904 59019 [V- 2307]

■ Residential Plots 240 Sq.yds Each of Plot No. 51 & 52 W/F and 268 Sqyds of Plot No.42 E/F 40 ft Road in VUDA Approved Layout Situated at Bhogapuram. Ph : 88867 56222 [V-5247]

■ 2 లక్షల 99వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి మరియు 4 లక్షల 40 వేలకే గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు @ కొత్తవలస. ఫోన్ : 88852 87788 [V- 797390]

■ 167 Sq.Yards LIG Plot South Facing in Madhavadhara VUDA Layout for sale. Ph : 99490 29615, 99086 32413 [V- 797016]

■ అచ్యుతాపురం - యలమంచిలి హైవేకి అతి దగ్గరలో అయ్యప్పస్వామి ఆలయం ఎదురురోడ్‌లో Opel Pride Park (VUDA అప్రూవ్) వెంచర్‌నందు S/F 250+250 చ॥గ॥ స్థలం అమ్మకం. ఫోన్ : 98483 89414 [V- 2289]

■ లంకెలపాలెం కమర్షియల్ సైట్ 455 గజాలు ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రక్కన సూటబుల్ ఫర్ లాడ్జి బ్యాంక్ & డిపార్ట్‌మెంట్ స్టోర్స్ గజం : 31,000/-. సంప్ర : 81213 99496 [V- 2888]

■ సింహాచలం నందు 360 Sq.Yards స్థలం అమ్మకానికి కలదు. LRC Paid 30 Feet Road, Rs .Sqyards, 36000 సంప్ర: 9030335656, 8885133666 [C-777260]

■ తుని బైపాస్‌ను ఆనుకుని డి-మార్ట్ వద్ద నుండి రైల్వే గేటుకు వెళ్లే రోడ్డు దగ్గర కార్నర్ బిట్ ప్లాట్ నెం.6, 266.6 గ॥లు కలది అమ్మబడును. ✆ : 98485 25672 [R-1151838]

RENT

■ కమర్షియల్ అద్దెకు 60ft రోడ్, 2 షట్టర్లు, 1200sft , దువ్వాడ బ్రిడ్జి వద్ద, స్టోర్స్/బొటిక్/క్లినిక్/ఆఫీస్/గోడౌన్‌కు అనువైనది. సంప్ర: 9177060061 [C-777269]

TO-LET COMMERCIAL

■ Commercial Space about 500 Sft, 1st Floor, Main Road facing with ample parking. Opposite to Zinc Main Gate, Malkapuram Road, Gajuwaka. Cont : 80749 59574 [V- 1904]

TO - LET

■ 3BHK Flat Semi Furnished in KSR Green Valley, Madhavadhara, South facing Available, Immediately. Ph : 99591 12578 [V- 797035]

■ Single Bed Room portions are available for Rent Opposite to Zinc Main Gate Malkapuram Road, Gajuwaka. Cont : 80749 59574 [V- 1905]

■ పెందుర్తి జంక్షన్, ఆనందపురం రోడ్డులో మంచి రన్నింగ్‌లో ఉన్న టిఫిన్ సెంటర్ అద్దెకు కలదు మరియు గొడౌన్, సిమెంట్, టైల్స్ వేరే ఇతర వ్యాపారములకు షాపులు అద్దెకు కలవు. ఫోన్ : 91004 36676 [V- 797066]

■ To Let : 830 sft, First Floor 2 Flats, Plot No-17 at Vinayanagar Layout, Ambativalasa, Vizianagaram. Cont : 91777 55351 [V- 11781]

Services

HOMOEPATHY

■ Astrohomoeopathy.in Fertility n Geriartics Speciality Kirilian aura Photography. Consultation by Appointment. Ph : 80193 23239 [V- 1778]

www.sakshi.com

BUSINESS OFFER

■ Vizag Based Branded Ladies Garments Manufacturer invites areawise wholesalers & Retailers we also accept Bulk stitching orders. Cont : 94410 23766 [V- 3960]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800496710 [H-42904]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11342]

OLD AGE HOME

■ వృద్ధులకు మంచాన ఉన్నవారికి & రిటైర్డైన వృద్ధులకు ఆహ్లాదకర వాతావరణంలో తక్కువ రేటుకే షేరింగ్ రూము, డాక్టర్, నర్స్ 24 గం॥ మీ ఇంటివద్దకే సేవలు @ పంజాబ్ హోటల్ జం॥ హైవే ప్రక్కన. ఫోన్ : 63046 41223 [V- 679]

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 797398]

SEPTIC TANK CLEAN

■ బాలాజీ GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఐరుగుపారుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 27171 [V-2306]

T.V. REPAIR

■ SVS TV రిపేర్స్ : 83677 16961 LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex. 5 సం॥ వారంటీ కలదు. [V-797088]

Wanted

■ ప్రముఖ టెలికామ్ టవర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ కొరకు ఈ క్రింద పనులు చేయుటకు అర్హత మరియు అనుభవం కల కాంట్రాక్టర్స్ కావలెను. 1. GI ఫ్లాట్ బార్స్‌తో ఎర్త్ పిట్ తయారు చేయుట మరియు ఎలక్ట్రికల్ ఎర్తింగ్. 2.ఫౌండేషన్ బెడ్ పై టెలికామ్ ఎక్విప్మెంట్ ఇన్స్టలేషన్. 3.సోలార్ స్ట్రక్చర్ మరియు ప్యానెల్స్ ఇన్స్టలేషన్. 4.కేబుల్ లేయింగ్ మరియు టెర్మినేషన్. 5.టవర్ నుండి ఎర్త్ పిట్ వరకు ఎర్త్‌స్ట్రిప్ రన్ చేయుట మరియు ఏవియేషన్ లాంప్ ఫిక్స్ చేసి కేబుల్ రన్ చేయుట. సంప్రదించండి. ✆ 88869 54499, 91604 42234. [OA-333]

■ మా బ్యాంకింగ్ రిటైల్ Assetలో పనిచేయుటకు డాక్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్-20, టెలికాలర్స్ -30, ప్రాసెసింగ్ మేనేజర్స్-20, బ్రాంచ్ మేనేజర్స్-5, రిక్రూట్మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ Below Age 23 Years (M/F) కావలెను. జీతం : 20k to 30k. భోజన వసతులు కల్పించబడును. ఫోన్ : 93914 51032 [V- 797029]

■ Join as LIC Agent అదనపు ఆదాయం కోసం ఆలోచిస్తే పని జరగదు. ప్రభుత్వరంగ సంస్థ LICలో ఏజెన్సీ తీసుకోండి. 30 సంవత్సరాల అనుభవంతో చెబుతున్నా.. మీ ఆదాయానికి నేను గ్యారంటీ. బొమ్మిడి సత్యనారాయణ : 98480 17499 [V-2288]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221950]

■ Required experienced collection Telecallers (F) for Banking & Non Banking Area. Dwaraka Nagar, Vizag. Fixed Salary+Incentives ✆ 73820 14052 [B-548]

■ Wanted Pre-primary, Primary Teachers for all subjects. Salary : 10k to 15k and High School Teachers to teach Telugu, Hindi, English, Maths, Biology and Social for Clases 6th to 10th (E.M) Salary : 15k to 20k. Cont : Sri Gayatri Vidaya Nilayam, Madhurawada, MVP Colony. Ph : 92466 15567, 92466 12798 [V- 36510]

■ సుజాతనగర్‌లో క్లబ్ 10 చికెన్ రెస్టారెంట్‌లో ఫ్రైడ్ చికెన్ స్టైల్స్ (లాలీ పాప్స్, పాప్‌కార్న్, వింగ్స్) బర్గర్స్, పిజ్జాస్ & Mocktails చేయుటకు మాస్టర్ చెఫ్ కావలెను. ఫోన్ : 63005 48438 [V- 797089]

■ Wanted Teachers LKG, UKG Science, Social (Ist to Vth) Class. Sri Kumar's School, Gajuwaka. Contact : 98490 80588 [V- 796958]

■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, కలకత్తా, అహ్మదాబాద్, హైదరాబాద్, విజయవాడ బ్రాంచీల కొరకు AGM, GM, మేనేజర్స్, MM, DO, HR, PRO, సూపర్‌వైజర్స్, అడ్మిన్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్ లీడర్స్, అడ్వైజర్లు, అకౌంటెంట్స్, డ్రైవర్లు, టెలీకాలర్స్, PA/PS, VRS, రిటైర్డ్, Ex. సర్వీస్‌మెన్ మొ॥ వారు M/F కావలెను. భో+ వ+ మంచిజీతం. ✆ 94916 51122, 94918 21122 [B-1206489]

■ ప్రముఖ బ్యూటీ సెలూన్ నందు పనిచేయుటకు 30 సంవత్సరాలలోపు గల ఫీమేల్ హెల్పర్స్ కావలెను. Qlf : Inter, Salary - 18,000/- అనుభవం అవసరం లేదు. ఫోన్ : 74162 98337 [V- 797399]

■ వైజాగ్‌లో బ్యాంక్ వాల్యూయర్ ఆఫీస్ నందు పనిచేయుటకు డిప్లొమో సివిల్ ఇంజనీర్ M/F అభ్యర్థులు కావలెను. గతంలో బ్యాంక్ వాల్యూయర్ ఆఫీస్ నందు పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఫోన్ : 95057 99599 [V-797036]

■ సెక్యూరిటీ గార్డులు కావలెను, P.F, E.S.I, రూం, భోజనం కలదు. RSR జగదాంబ - జడ్జికోర్టు CMR రోడ్డులో విమల్ షోరూం పై 3వ ఫ్లోర్, వైజాగ్, ఉద్యోగ వివరాలకి RSR Jobs APP లో చూడండి. ఫోన్ : 87904 11889 [V- 1334]

■ మీరు ఉన్న చోటు నుండి డిజిటల్‌గా వర్క్ చేస్తూ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో అధిక ఆదాయం సంపాదించవచ్చు. (పార్ట్ / ఫుల్ టైం) 100% ఎటువంటి ఫీజులు ఉండవు. సంప్ర : 97015 05819 [V-797085]

■ Work From Home to Earn No Need Experience No Fee, No Target, Free Training Class Also Plz Cont : 72860 41784 [V-797026]

■ ఉద్యోగ అవకాశం : 28 సం॥ పూర్తి చేసుకున్న మా సంస్థలో ఈ క్రిందినుదహరించిన ఉద్యోగాలు కల్పించబడును. మీరు పదవీ విరమణ చేసి ఉన్నారా, చిరుద్యోగులా, పార్ట్ టైం జాబ్ కోసం చూస్తున్నారా, గృహిణులా, వర్క్ ఫ్రమ్ హోమ్ కోసం చూస్తున్నారా అధిక ఆదాయం పొందాలంటే వయో పరిమితి 30 సం॥ పైబడి 1 సం॥ అనుభవం ఉండాలి. మీ గత ఉద్యోగ అనుభవం బట్టి మీకు తగ్గ ఉద్యోగం / ఆదాయం ఇంటర్వ్యూ సమయంలో నిర్ణయించబడును. నెలకు అధిక ఆదాయం సంపాదించుకునే అవకాశం. ఇంటర్వ్యూలు ఈ రోజు & రేపు ఉంటాయి. ఫోన్ : 99854 61280 (S.V. Rao) [V-673]

■ రామకృష్ణ గ్రూపు, (AP No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. వృద్ధుల/పేషంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 63010 53690, 96032 03355 [B-1206480]

■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, జైపూర్, కలకత్తా, అహ్మదాబాద్ బ్రాంచీల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం.ల వయస్సు గల వారు కస్టమర్‌కేర్ కొరకు , టెలీకాలర్స్/అడ్మిన్లు స్త్రీలు మాత్రమే కావలెను. భో+వ+మంచి జీతం. ఇంటర్వ్యూ: విజయవాడ. ✆ 92814 52830, 92814 52840. [B-1255408]

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పని చేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు మరియు కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725, 9666114383 [G-781733]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 18k. ఫోన్: 9160900024 / 9640400073. [HA-953]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడీకేర్‌టేకర్స్, లేడీనర్సులు, కాంపౌండర్స్, ఆయాలు భార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391036931, 9246585901. [HA-12583]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221890]

■ అన్ని కులముల వారికి సంబంధములు చూపించబడును. స్త్రీలకు ఫీజు లేదు. బ్రాంచి చేయు వారు, ఏజెంట్లు, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 94920 33897, 9490416355 (W) www.rohinimarriagelines.com [B-607]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.